


www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 30 | మార్చి | 2025


# నేడు పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన

- -జాతీయ రహదారుల నిర్మాణంతో నగరానికి రింగ్ రోడ్డు
- -భద్రాద్రి ఆలయానికి రూ. 34 కోట్ల నిధులు మంజూరు
- -నేటి నుంచి సన్నబియ్యం
- -మీడియా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఉగాది పర్వదినం నాడు ఖమ్మంజిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. సీతా రామ ఎత్తిపోతల పథకానికి రూ. 600 కోట్లు ఖర్చు చేసి ఆరునెలల వ్యవధిలో 1,500 క్యూసెక్కుల పరిమాణంతో రాజీవ్ కెనాల్ లింక్ కాలువను పూర్తి చేయడం జరిగిందన్నారు. సాగునీటి ఇబ్బందులు వచ్చినప్పుడు వైరా, తల్లాడ, పెనుబల్లి, వేంసూరు

మిగతా 2లో..

# కొత్తగూడెం నియోజకవర్గానికి మహర్దశ



- - అన్ని రంగాల అభివృద్ధికి ప్రభుత్వం సుముఖత
- - కార్పోరేషన్‌కు రూ.300 కోట్ల నిధులు కేటాయింపు
- - అమృత్‌జల్ పథకానికి రూ. 170 కోట్లు
- - త్వరలో ఎర్త్ యూనివర్సిటీ
- - ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ
- - జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కృషి

**ప్రజాపక్షం/భద్రాచలం :** కొత్తగూడెం నియోజకవర్గానికి మహర్ధశ పట్టనుందని, రాష్ట్రంలోనే ఆ ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం కొత్తగూడెంలోని ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోనుందన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు శుభ పరిణామమని, రూ.300 కోట్ల నిధులను కార్పోరేషన్ కోసం కేటాయించిందన్నారు.తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు. ఉద్యోగులు పెరగడంతో కొత్తగూడెం కేంద్రంగా మేయర్ ఉంటారని, మరో ప్రక్క పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగుమం అవుతుందని చెప్పారు. తద్వారా అర్భన్ డెవలప్మెంట్ అథారిటిగా కూడా మరింత అభివృద్ధికి నోచుకుంటుందన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైన్లు లేని గల్లీ ఉండరాదని ఇందుకోసం ప్రభుత్వంతో చర్చించి మరిన్ని నిధులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్‌జల్‌కు కొత్తగూడెంకు రూ.120 కోట్లు, పాల్వంచకు రూ.50 కోట్లు కేటాయించారన్నారు. కొత్తగూడెం కేంద్రంగా కేంద్రీయ విద్యాలయం, బూర్గంపాడులో నవోదయ స్కూల్, పోస్టాఫీస్ సెంటర్‌లో ఉన్న సింగరేణి హైస్కూల్‌ను యాజమాన్యం మోడల్ స్కూల్‌గా మారుస్తున్నారని తెలిపారు. సింగరేణి ఉమెన్స్ కాలేజీలో ఎంబిఏ, బిబిఏ, బిసిఏ కోర్సులు రానున్నాయని, సింగరేణి సంస్థ ఇందుకోసం మన సలహాలు సూచనలు కోరిందన్నారు. సిఎస్ఆర్ పాలసీలో భాగంగా టాటా కంపెనీ కొత్తగూడెం ఐటిఐని దత్తతుతీసుకుందని, రుద్రంపూర్‌లో ఉన్న పాలిటెక్నిక్ కాలేజీ నూతన భవనాల కోసం నిధులు రానున్నాయని చెప్పారు. కొత్తగూడెం, పాల్వంచ జూనియర్ కాలేజీ నూతన భవనాల కోసం ప్రభుత్వం నిధులు

మిగతా 2లో..




# ఛత్తీస్‌గఢ్‌లో అడవుల్లో మరోసారి రక్తసిక్తం..!

వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 18 మంది మావోయిస్టులు మృతి
- - నలుగురు భద్రతా సిబ్బందికి గాయాలు
- - వరస ఘటనలతో మావోయిస్టులు ఉక్కిరిబిక్కిరి



మెయిన్‌లో..






# నేడు పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన

(మొదటిపేజీ తరువాయి)
మండలాల పాటు పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజక వర్గాల్లోని పంటలను కాపాడుకోవచ్చునన్నారు. భద్రాద్రి రామాలయ అభివృద్ధికి రూ. 34 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. భద్రాద్రి ఆలయానికి మహర్దశ రానుందని ఆయన తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో నడిచే మైన్స్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా మార్చామని జీయోలాజీకి సంబంధించి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరగా సిఎం నిపుణులతో చర్చించి ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జరిగిందని త్వరలోనే ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయన్నారు. కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని మంత్రి తుమ్మల తెలిపారు. పాండురంగాపురం నుంచి విష్ణుపురం రైల్వేలైన్ మంజూరు కావడం జరిగిందని సారపాక వరకు పొడిగిస్తే భద్రాచలానికి లింక్ ఏర్పడుతుందన్నారు. ఖమ్మంజిల్లాలో అన్ని నియోజక వర్గాలను కవర్ చేస్తూ జాతీయ రహదారుల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తుమ్మల తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయితే ఖమ్మంకు రింగ్ రోడ్డుగా ఉపయోగపడుతుందని ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయన్నారు., రాష్ట్ర వ్యాప్తంగా 14 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు మూడేళ్లలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. గ్రానైట్ పరిశ్రమ మీద ఆధారపడే యువకులకు లాభం చేకూర్చేలా మార్గదర్శకాలు ఇచ్చిన ముఖ్యమంత్రికి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. పాత నేలకొండపల్లి రోడ్డుకు రూ. 20 కోట్లు నిధులు మంజూరు చేడయం జరిగిందన్నారు. సన్న బియ్యానికి బోనస్ డబ్బులు చెల్లించడం జరిగిందని ఎవరికైనా రాకపోతే రైతులు అధికారులను సంప్రదించాలన్నారు. మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపుకలెక్టర్‌పి. శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, నేషనల్ హైవే మేనేజర్ దివ్య, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సన్నబియ్యం పంపిణీ

## -ప్రతి ఒక్కరికి ఆరు కేజీలు



ప్రజాపక్షం/ఖమ్మం : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకం ఉగాది నుంచి ప్రారంభం కానుంది. ఏప్రిల్ మాసానికి సంబంధించి లబ్దిదారులందరికీ పోషక విలువలతో కూడిన నాణ్యమైన సన్నబియ్యాన్ని అందించనున్నారు. ఖమ్మంజిల్లాలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి లబ్దిదారునికి ఆరు కేజీల సన్న బియ్యం అందించనున్నారు. అంత్యోదయ కార్డు కలిగిన వారికి కార్డుకు 35 కేజీలు, అన్నపూర్ణ కార్డు కలిగిన వారికి ప్రతి కార్డుకు 10 కేజీల చొప్పున పంపిణీ చేయనున్నారు. అంత్యోదయ కార్డుదారులకు కిలో పంచదార రూ. 13.50 పైసల చొప్పున అందించనున్నారు. ఖమ్మంజిల్లాలో 383717 రేషన్ కార్డులు ఉండగా ఈ రేషన్ కార్డుల పరిధిలో 1070243 మంది లబ్దిదారులు ఉన్నారు. ప్రతి నెల రేషన్ కార్డులకు సంబంధించి 6421458 కిలోలను ప్రతినెల పంపిణీ చేయనున్నారు. అంత్యోదయ కార్డులకు సంబంధించి 27,268 ఉండగా లబ్దిదారులు 77,783 మంది ఉన్నారు. వీరికి ప్రతినెల 954380 కేజీల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేయనున్నారు. అన్నపూర్ణ కార్డులు జిల్లాలో మూడు ఉండగా లబ్దిదారులు ఐదుగురు ఉన్నారు. వీరికి ప్రతి నెల ఐదు కేజీల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేయనున్నారు. రేషన్ కార్డులు లేకున్నా లబ్దిదారుల జాబితాలో పేర్లు ఉంటే వారికి రేషన్ అందించనున్నారు. కార్డుదారులు నాణ్యమైన సన్నబియ్యాన్ని డీలర్ నుండి పొందిన వెంటనే రశీదు పొందాలని జిల్లా పౌర సరఫరాల అధికారి సూచించారు. జిల్లాలోని ఏ రేషన్ దుకాణం నుంచైనా రేషన్ పొందే అవకాశం ఉందని ఆయన గుర్తు చేశారు.

# కొత్తగూడెం నియోజకవర్గానికి మహర్దశ

(మొదటిపేజీ తరువాయి)
కేటాయించిందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నూతన భవనాల కోసం రూ.4 కోట్లు కేటాయించారని, నూతనంగా సూజతనగర్ మండల కేంద్రంలో ప్రభుత్వం జూనియర్ కాలేజీకి రూ.74 కోట్లు కేటాయించారని చెప్పారు. కొత్తగూడెం కేంద్రంగా రూ.100 కోట్ల వ్యయంతో ఎర్త్ యూనియవర్సిటీ ఏర్పాటు కానుందని, ఇందు కోసం స్థల సేకరణ జరగాల్సి ఉందన్నారు. ఇప్పటికే ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని, కొత్తగూడెం, పాల్వంచ ప్రభుత్వాస్పత్రుల్లో అదనంగా మరో పది డయాల్సిస్ మిషన్లు రానున్నాయి. వీటితో కలిపి మొత్తం 20 మిషన్ల ద్వారా రోజుకు 200 మందికి రక్తశుద్ధి చేయవచ్చన్నారు. పాల్వంచ ప్రభుత్వాస్పత్రిని 100 పడకలుగా తీర్తిదిద్దనున్నారని, పాల్వంచలో సిటి స్కాల్, కొత్తగూడెంలో ఎంఆర్‌ఐ స్కాన్ పరికరాలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు, కిన్నెరసాని బ్యాక్ వాటర్ ద్వారా నియోజకవర్గంలో ఆఖరి మడి కూడా తడిసేలా చేస్తామని, అవసరమైతే ఐటిడిఏ ద్వారా మోటార్లు ఏర్పాటు చేసి పంటలు పండేందుకు కృషి చేస్తామని చెప్పారు. 250 ఎకరాల్లో పాల్వంచలో జూ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం అంగీరించిందని,త్వరలో ఆ పనులు ప్రారంభం అవుతాయని చెప్పారు. ఎయిర్ పోర్టు ఏర్పాటుకు సాంకేతిక ఇబ్బందులు వచ్చాయని, విండ్ రోసెస్ పద్ధతిలో గాలి తరంగాలు వీస్తున్నందును, దిశమార్చి మరోసారి సర్వేచేసి ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం నుండి హామీ ఉందన్నారు. సేతుబంధం పథకం ద్వారా రూ.158 కోట్లతో బైపాస్‌రోడ్లు, ఫైఓవర్‌లు ఏర్పాటుకానున్నాయని, రూ.500 కోట్లతో కొత్తగూడెం రింగ్‌రోడ్ పనులు జరుగుతాయని, ఇప్పటికే డిపిఆర్ పూర్తయిందన్నారు. ఐటి హాబ్, ఇండస్ట్రియల్ హాబ్, ఆటోనగర్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదించామని, సింగరేణి అనుసంధానంతో మల్టీప్లెక్స్, షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనున్నట్లుతెలిపారు. రైతులు వారివ్యవసాయ భూములకు సులువుగా చేరుకునేందుకుగానూ రూ.10 కోట్లతో రోడ్డు మార్గాలు వేయనున్నామని చెప్పారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలను ఇప్పంచి తీరుతామని, దేశ వ్యాప్తంగా ఈ విషయంలో కోర్టు అడ్డంకులు ఉన్నందున బిపిఎల్ కోటాలో అయినా ఇప్పించేందుకు కృషి చేస్తామని, దీనిపై కలెక్టర్‌తో మరో సారి చర్చించి ఎలాంటి ప్రతిబంధకాలు లేకుండా ప్రయత్నిస్తామని చెప్పారు. జర్నలిస్టుల కోసం కేటాయించిన స్థలం అలానే ఉందని, దానికి ఫెన్సింగ్ వేయమని ఇప్పటికే అధికారులకు చెప్పామని చెప్పారు. కొత్తగూడెం మాజీ ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు ఏదేదో మాట్లాడుతున్నారని, జర్నలిస్టుల స్థలాన్ని వారేకేటాయించినట్లు చెప్పుకుంటున్నారు కానీ, కేటాయించినట్లు అయితే ఆ రోజే ఎందుకు పంచలేదని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా,రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ సభ్యుడు వీరస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకన్న, చంద్రగిరి శ్రీనివాస్, చలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు,భూక్యా ధస్రు, వాసురెడ్డి మురళీ, ఉప్పుశెట్టి రాహుల్, దిట్టి లక్ష్మీపతి, పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవం కోసమే ఆవిర్భవించిన పార్టీ టిడిపి



ప్రజాపక్షం/ మధిర : తెలుగువారి ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమం కోసమే తెలుగుదేశంపార్టీ ఆవిర్భవించిందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్‌బాబు పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి బాధ్యులు మల్లాది హన్మంతరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శేఖర్‌బాబు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం, ఔనత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిచేపేందుకు ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు టిడిపి పార్టీని స్థాపించిన అనతికాలంలోనే అధికారంలోకి వచ్చి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో టిడిపి ఒక బలమైన శక్తిగా ఆవిర్భవించి అధికారం చేపట్టడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ముందుగా పట్టణంలోని ప్రధాన కూడళ్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం రామనాథం, మేడా వెంకటేశ్వరరావు, వేల్పుల కొండ, యడవల్లి నాగభూషణం, వీరవల్లి కోటేశ్వరరావు, బత్తినేని రామకృష్ణ, వాసిరెడ్డి ఈశ్వర్, రాణి, లీలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దళితవాడలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి




ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: దళితవాడలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కేవీపీఎస్) పాలేరు డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను అన్నారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో గల తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆరెంపుల ఉప్పలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ... పాలేరు నియోజకవర్గంలో 215దళితవాడలు ఉన్నాయని,అవన్నీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఎస్‌సీ కమ్యూనిటీ హాళ్లు అసంపూర్తిగా నిలిచిపోయాయని వెంనటి వాటిని పూర్తిచేయాలన్నారు. అలాగే దళిత కాలనీలు శిథిలావస్థకు దగ్గరలో ఉన్నాయని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చాలా గ్రామాల్లో దళితుల భూములకు పట్టాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజీవ్ యువ వికాసం స్కీంలో ప్రత్యేకంగా నిరుద్యోగ దళిత, యువతీ, యువకులకు అర్హులైన ప్రతి ఒక్కరికి లోన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దళితవాడల్లో మౌలిక వసతులను కల్పించి, సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. నాయుడుపేటకాల్వొడ్డు మధ్యలో నిర్మిస్తున్న తీగల వంతెన వల్ల జలగంనగర్ ప్రాంతంలో సుమారు 150కుటుంబాలు నిర్వాసితులు అవుతున్నారని నష్టపరిహారం అందలేదన్నారు. అనంతనం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ రాంప్రసాద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాపిట్ల సత్యనారాయణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, ఊరడి సుదర్శన్‌రెడ్డి, నంద్ర ప్రసాద్, నందిగామ కృష్ణ, వెంకట్రావు, సారయ్య, బాలయ్య, బాలరాజ్, రామనాథం, శ్రీను, అశోక్, శ్రీను, యాదగిరి, నాగేశ్వరరావు, కృష్ణ, బ్రహ్మం పాల్గొన్నారు.

# రైతు అభివృద్ధే సహకార సంఘం లక్ష్యం



ప్రజాపక్షం/ మధిర : రైతుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా మధిర సహకారం సంఘం పనిచేయటం జరుగుతుందని సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక సొసైటీ కార్యాయలంలో జరిగిన మహాజన సభలో ఆయన మాట్లాడుతూ సంఘం పరిధిలోని రైతులకు సకాలంలో రుణాలు, విత్తనాలు, ఎరువులు పంపిణీ చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. సంఘం నందు 488మంది రైతులకు గాను రుణమాఫి కింద రూ.3.29కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గత సంవత్సరం సంఘం సుమారు రూ.13లక్షలు లాభంలో ఉందని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఏడుకొండలు, సంఘం డైరెక్టర్ వనమా పిచ్చయ్య, అసిస్టెంట్ మేనేజర్ గోపిరెడ్డి, సంఘం సెక్రటరీ డి.శ్రీనివాస్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# విచారణ ఖైదీలు మంచి ప్రవర్తనతో మెలగాలి

## - జిల్లా న్యాసేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి




ప్రజాపక్షం/భద్రాచలం : విచారణలో ఉన్న ఖైదీలు మంచి ప్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాసేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. శనివారం ఆమె భద్రాచలం స్పెషల్ సబ్ జైల్‌ను ఆమె సందర్శించారు. ఖైదీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన నేరాలతో ఖైదీలుగా మారి జైలు జీవితం గడపాల్సి వస్తుందని, తద్వారా విలువైన భవిష్యత్ పాడవుతుందన్నారు. న్యాయవాదిని నియమించుకునే స్థోమత లేని ఖైదీలకు ఉచితంగా న్యాయవాదిని నియమించనున్నట్లు తెలిపారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వడ్డించే ఆహారం, సదుపాయాలు, ఆరోగ్య పరిస్థితిల గురించి విచారించారు. మార్పుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ పి నిరంజన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదల దరి చేరాలి




**-రఘునాథపాలెం మండలానికి అధిక ప్రాధాన్యత**
**-రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు పేదల దరి చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండల పరిధిలోని వి. వెంకటాయపాలెంలో ఎన్నెస్పి కెనాల్ నుండి ఇల్లందు , వైరా బైపాస్ రోడ్డు వరకు సిఆర్ఆర్ నిధులు రూ. 2.50 కోట్లతో చేపట్టిన బిటి రోడ్డు నిర్మాణ పనులకు, ఎస్సి కాలనీ నందు రూ. 60 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. వి. వెంకటాయపాలెం గ్రామంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఎన్‌టిఆర్ హయాంలో ఈ ప్రాంత ప్రజల కోసం లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దాని మరమ్మతుల కోసం మూడేళ్ల క్రితం నిధులు కేటాయించినట్లు తెలిపారు. రఘునాథపాలెం మండలానికి సాగునీటిని అందించేందుకు రూ. 66 కోట్లతో మంచుకొండ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టామని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ లిఫ్ట్ ద్వారా మండలంలోని 33 గ్రామాలకు సాగునీటిని అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఖమ్మం నియోజక వర్గంలో ఉన్న ఏకైక మండలం రఘునాథపాలెం అని ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి ఎక్కువ శాతం మండలానికి కేటాయిస్తామని తెలిపారు. అర్హులైన పేదలను గుర్తించి వారికి ఆ ఫలాలు అందేలా నాయకులు కృషి చేయాలన్నారు. మండలానికి కేటాయించిన ఇండ్లకు సంబంధించి ప్రాధాన్యత క్రమంలో అర్హులకు అందించాలని తెలిపారు. దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అభివృద్ధికి ప్రజల సహకారం కూడా అవసరమని ఆయన తెలిపారు. అనంతరం డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా పోజిషన్ సర్టిఫికెట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు, జెడ్పిసిఈవో దీక్షారైనా, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, ఆర్డీవో జి. నర్సింహారావు, ఎంఆర్‌వో లూథర్ విల్సన్, ఎంపిడివో అశోక్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, సొసైటీ ఛైర్మన్లు రావూరి సైదబాబు, తాతా రఘురాం, ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్నవెంకటేశ్వర్లు, ఏఎంసి వైస్ ఛైర్మన్ తల్లాడ రమేష్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సాధు రమేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాపా ఆదినారాయణ, దీప్లానాయక్, కిలారు వెంకటరమణ, బానోత్ కిషోర్ నాయక్, బండి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల పెద్దతండలో అక్కడి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 100మంది పేద ముస్లింలకు రంజాన్‌తోఫాను శనివారం పంపిణీ చేశారు. దీనికి మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యలయం ఇంఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ కిషోర్, పూల్‌చంద్, బానోత్ హరి, బానోత్ కొండల్, ధరావత్ రమేష్‌నాయక్, ధరావత్ రామారావు, బానోత్ సుమన్, బోడా రవి, షేక్ లాలు, పెద్ది సైదులు(ఆర్ఎంపీ), జగదీశ్వర్, వెంకట్రావ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మెకానిక్ కుటుంబానికి నిత్యావసరాలు పంపిణీ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ ఆల్ టూ వీలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మెకానిక్ కుటుంబానికి నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఖమ్మం నగరంలో 20 ఏళ్లుగా మెకానిక్ వృత్తిలో కొనసాగుతూ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ప్రకాష్ నగర్‌కు చెందిన ఎస్‌కె పాషా కుటుంబానికి యూనియన్ ఆధ్వర్యంలో రూ. 15వేల నిత్యావసర వస్తువులు, నాలుగు వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు వంగాల కొండలరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మెకానిక్ సోదరులకు యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. యూనియన్‌లో సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరికి యూనియన్ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. మెకానిక్ సోదరులంతా కలిసి పాషా కుటుంబానికి చేయూతనందించడం సంతోషంగా ఉందన్నారు. మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి యూనియన్ ఆధ్వర్యంలో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం, హమీద్, అన్వర్, మురళి, లాలయ్య, సత్యం, అబ్బాస్, చారి, చాంద్ మీరా, నరేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆవిర్భావ సందర్భంగా అన్నదానం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు ప్రాంతంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ప్రతి రోజు నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ నిర్వాహకులు నల్లమల రంజిత్ ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుత్తా సీతయ్య, గుండెపిన్ని నాగేశ్వరరావు, తాళ్లూరి శ్రీనివాసరావు, తాడిశెట్టి స్వాతి, రంగిశెట్టి మంగమ్మ, డివిఎస్ నారాయణ, రమణ, లావణ్య, రత్నకుమారి, కృష్ణమాచారి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్‌కిడ్జ్‌లో ఉగాది సంబురాలు






**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం శ్రీ విశ్వవసు నామ తెలుగు సంవత్సరాది (ఉగాది) వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సూర్య భగవాన్‌కు పొంగలి నైవేద్యంగా సమర్పించి ప్రకృతి మాతకు విశేష పూజలు నిర్వహించారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని విద్యార్థులు తయారు చేసి అందరికి పంచారు. అరిటాకులు, మామిడికాయలతో పాఠశాలను ప్రత్యేకంగా అలంకరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ ప్రకృతిలో కొత్త చిగుళ్ల పూసి రమణీయంగా ఉండటం ప్రతి ఒక్కరి జీవితంలో గత కాలపు కష్ట నష్టాలు తొలగిపోయి కొత్త ఆశలతో నూతన శకానికి ఆవిష్కరణ జరుగుతుందనే విషయాన్ని తెలియజేస్తుందన్నారు. ఉగాది పచ్చడి స్వీకరించడం ద్వారా జీవితంలోని అన్ని అనుభవాలను సమానంగా స్వీకారించాలన్న భావనను తెలియజేస్తుందన్నారు.

**రంజాన్ వేడుకలు...**

ముస్లింల పవిత్ర పర్వదినం ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పర్వదిన వేడుకలను స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు మత సామరస్యాన్ని ప్రతిభింబిస్తూ ప్రత్యేక నమాజ్‌ను నిర్వహించారు. ఒకరినొకరు అలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సేమియా, మిఠాయిలు పంచుకుంటూ సంతోషంగా గడిపారు. అన్ని మతాలకు ప్రాధాన్యతనిస్తూ తమ పాఠశాలలో సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిభింభించేలా వేడుకలను నిర్వహిస్తున్నట్లు కృష్ణచైతన్య తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చొరవతో దెందుకూరు గ్రామానికి చెందిన భీమనపల్లి వివేక్‌కు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్‌రావు చేతుల మీదుగా శనివారం అందించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ప్రజలకు వైద్య ఖర్చులు పెద్ద ఎత్తున పెరగుతున్నాయని అన్నారు. ఈ ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం రంగంలో మెరుగైన వైద్యాన్ని పేదలకు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు, మండల కార్యదర్శి మందా సైదులు, పార్టీ నాయకులు అనుమోలు భాస్కర్‌రావు, దెందుకూరు గ్రామశాఖ కార్యదర్శి అల్లూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్లౌడ్, సైబర్ సెక్యూరిటీపై ప్రత్యేక శిక్షణ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఐబిఎం కంపెనీ క్లౌడ్, సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను నిర్వహించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఐటిసి అకాడమీ ఆధ్వర్యంలో ఐబిఎం కంపెనీ ఏడబ్ల్యూఎస్ క్లౌడ్, సైబర్ సెక్యూరిటీపై సిఎస్ఈ, ఈసిఈ చివరి సంవత్సరం విద్యార్థులకు 42 గంటల ప్రత్యేక శిక్షణను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణలో సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్‌పై ప్రాథమిక స్థాయి నుంచి ఆధునాతన స్థాయి వరకు అవగాహన కల్పించారన్నారు. ఏడబ్ల్యూఎస్ సర్వీసెస్ అయిన ఈసి2, విపిసి, ఐఏఎం, ఎస్3, ఆర్‌డిఎస్ మొదలగు అంశాలపై హ్యాండ్స్ శిక్షణ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సైబర్ భద్రత రంగంలో సైబర్ దాడులు, నేరాలు, స్కాముల వంటి సమస్యలపై అవగాహన కల్పించారు. ఐటి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ధాత్రి మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు ఐబిఎం, ఐటిసి అకాడమీ జాయింట్ సర్టిఫికెషన్ అందుకుంటారని ఆమె తెలిపారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఈ శిక్షణ విద్యార్థులకు తమ భవిష్యత్తులో కెరీర్ బలోపేతానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లౌడ్ ఆఫ్ లీడ్ నల్లమల కిరణ్, సైబర్ సెక్యూరిటీ లీడ్ కాటేసాయి కిషోర్, ఐటిసి అకాడమీ రిలేషన్ షిప్ మేనేజర్ ఎస్‌కె గౌస్‌పాషా, కళాశాల అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జే. రవీంద్రబాబు, ఎన్. శ్రీనివాసరావు, టిపివో ఎన్. సవిత, కో ఆర్డినేటర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి





**ప్రజాపక్షం/ మధిర :** ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు కోట వెంకట్, కన్నెపోగు వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలో ని మాటూరు, మాటూరుపేట, అంబారుపేట, ఇల్లూరు అంగన్వాడీ కేంద్రాల్లో మధిర సిడిపిఓ బాలత్రిపుర సుందరి అధ్యక్షతన అంగన్వాడీ టీచర్లకు మానవ హక్కులు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన మహిళల హక్కులను దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు సమాజంలో అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని తెలుసుకుని మరికొంత మందికి తెలియచేయాలని కోరారు. ఈ సమావేశాల్లో అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## నవ శకానికి ప్రతిరూపం తెలుగుదేశం పార్టీ



**ప్రజాపక్షం/ తల్లాడ :** నవ శకానికి ప్రతిరూపంతో పాటు పేదల పార్టీగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించిన అనతికాలంలోనే అధికారంలోకి వచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. గతంలో ఎన్నో పార్టీలు వచ్చినప్పటికీ కాలగర్భంలో కలిశాయని, తెదేపా మాత్రం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండటం వల్లే ఎంతో ఘన చరిత్ర కలిగి ఇన్నాళ్లు చెక్కుచెదరకుండా ఉందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. తొలుత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు సరికొండ శ్రీనివాసరాజు, మొక్కా కృష్ణార్జున్, దుగ్గినేని వెంకటేశ్వర్లు, ధూపాటి భద్రరాజు, టెంటు సురేష్, కొత్తపల్లి దానయ్య, యల్లంకి వెంకటయ్య, ఓర్సు గురవయ్య, కేతినేని చలపతిరావు, గరిక వెంకటేశ్వరరావు, ఆవుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



**ప్రజాపక్షం/ తల్లాడ :** రంజాన్ పర్వదినం సందర్భంగా తల్లాడ మండలంలో ముస్లిం సోదరులకు శనివారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. తల్లాడ పట్టణానికి చెందిన షేక్. అహ్మద్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు షేక్. అక్బర్, షేక్.ఖదీర్‌పాషా, కుటుంబ సభ్యుల సహకారంతో (అహ్మద్ చారిటబుల్ ట్రస్ట్) ఆధ్వర్యంలో సుమారు 500కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. తల్లాడ, నారాయణపురం, మల్లవరం, వెంకటాపురం, ఎన్టీఆర్ కాలనీకి చెందిన ముస్లిం సోదరులకు షేక్ అహ్మద్ కుమారుల చేతుల మీదుగా పంపిణీ చేయటం జరిగింది. రానున్న రోజుల్లో అహ్మద్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదర్ షేక్ మస్తాన్, షేక్.మెహరాజ్, గాలీబు, యూసఫ్, ఆయా గ్రామాల ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ పాయంకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మంత్రివర్గ విస్తరణలో ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లుకు చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తూము పెద్దరాఘవులు అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మెజారిటీతో ఎంఎల్ఏగా గెలిచి జనహృదయాలు గెలుచుకున్న గొప్ప నాయకుడు పాయం వెంకటేశ్వర్లు అని అన్నారు. ఇలాంటి జనహృదయనేతకు మంత్రి పదవి ఇస్తే పినపాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. పినపాక నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై గత సంవత్సర కాలంగా అలుపెరుగని యుద్ధం చేస్తున్నాడని అన్నారు. పాయం వెంకటేశ్వర్లు మంత్రి వర్గంలో చోటు కల్పిస్తే ఈ ప్రాంతం విద్యా, వైద్య, వ్యాపార, పర్యాటక కేంద్ర హబ్‌గా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ఆ ఏడుకొండల శ్రీనివాసుని ఆశీస్సులతో పినపాక నియోజకవర్గానికి మంత్రి పదవి వరిస్తుందనే నమ్మకం మకుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రభాకర్‌కు నివాళులర్పించిన రేగా



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన జినక ప్రభాకర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించారు. ఈ విషయం తెలుకొన్న మాజీ ఎంఎల్ఏ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి దహన ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోడి అమరేందర్, మణుగూరు మండల మాజీ జెడ్‌పిటిసి పోశం నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి

**-అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన**





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలోని 18వ డివిజన్ శ్రీరాంహిల్స్‌లో టియుఎఫ్ఐడిసి నిధులు కోటి రూపాయలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం కూడా అవసరమని తెలిపారు. ఖమ్మం నగరంలో మంచినీటి సరఫరా కోసం మరో రూ. 220 కోట్లను ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుందని తెలిపారు. ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. ఖమ్మం చుట్టూ చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయితే ఖమ్మంలో ట్రాఫిక్ సమస్య తగ్గుతుందన్నారు. నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల అభివృద్ధి కోసం రూ. 10 కోట్లు నిధులు మంజూరు చేశామని వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. సర్దార్ పటేల్ మైదానంలో సింథటిక్ రన్నింగ్ ట్రాక్, ఇండోర్ టెన్నిస్, బ్యాడ్మింటన్ స్టేడియం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇల్లందు క్రాస్ రోడ్డు సర్కిల్‌లో క్లాక్ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు, పారిశుధ్య నిర్వహణను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా సకాలంలో ఆస్తి పన్నును చెల్లించి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. అనంతరం గ్రానైట్ సబ్సిడీ రూ. 19కోట్ల విడుదలకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా గ్రానైట్ వ్యాపారులకు అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, జెడ్పి సిఈవో దీక్షా రైనా, ఆర్డీవో జి. నర్సింహారావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ హరినాథ్ బాబు, కార్పొరేటర్లు మందడపు లక్ష్మి మనోహర్, సాధు రమేష్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూనంనేనికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల స్థానిక రిజర్వేషన్ జడ్పిటిసి, ఎంపీటీసీ, రిజర్వేషన్ అమలు చేయాలని శాసనసభలో ప్రస్తావించి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో లక్షలాదిమంది ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ గత ప్రభుత్వం కెసిఆర్ హయంలో తొలగించి అన్యాయం చేశారని ప్రజాపాలన ప్రభుత్వంలో న్యాయం జరిగేంతవరకు కూనంనేని అండగా నిలవాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే విధంగా కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు ప్రస్తావించడం ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు ఎంతో మనోధైర్యాన్ని కలిగించిందన్నారు. సాంబశివరావుకు ప్రత్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి గౌరవ సలహాదారు అంబేద్కర్ వాది డాక్టర్ మద్దెల శివకుమార్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి సీనియర్ నాయకులు గోర్ల మోహన్ రావు, చదలవాడ సూరి, మాజీ ఎంపీటీసీ దారా శ్రీనివాసరావు, ఎనగంటి అర్జున్ రావు, కొమ్ము శ్రీరామ్, కర్లపూడి సుందర్ పాల్, మంద వెంకటేశ్వర్లు, కండె రాములు, గిరిశం, ఎనగంటి శ్రీనివాసు, గుర్రం అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం





**ప్రజాపక్షం/మణుగూరు:** మండలంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు శనివారం నియోజవర్గ నాయకులు వట్టం నారాయణ దొర అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర. ఇది కేవలం అధికారం కోసం అవిర్భవించిన పార్టీ కాదు. తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికి నాలుగు గోడల మధ్యకే పరిమితం అయిన రాజకీయం తెలుగుదేశం ఆవిర్భావంతో సామాన్యుని ముంగిటకు చేరిందన్నారు. మదరాసీ పరదాల మాటున మగ్గిపోతున్న తెలుగుజాతి ఔన్నత్యానికి ఎన్టీఆర్ వెలుగును ప్రసాదించారన్నారు. చంద్రబాబు హయాంలో ఆ వెలుగు విశ్వవ్యాప్తం అయిందన్నారు. దేశంలోనే తెలుగుదేశం పార్టీ కి ఒక ప్రత్యేకత వుందన్నారు. దేశ రాజకీయ యవనికపై దశాబ్దాలుగా ప్రస్థానం సాగిస్తున్న అతికొద్ది ప్రాంతీయ పార్టీలలో తెలుగుదేశం ముందువరుసలో వుందన్నారు. వర్తమాన రాజకీయాలలో తెలుగుదేశం పార్టీకి ఎదురైనన్ని సవాళ్లు మరే ఇతర పార్టీకి ఎదురుకాలేదన్నారు. ఎన్నో సవాళ్లు, ప్రతికూల పరిస్థితులకు తట్టుకొని మనుగడ సాగించడం తెలుగుదేశం పార్టీకే చెల్లిందన్నారు. అందుకు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వేసిన పునాది, చంద్రబాబు దానిని పటిష్టం చేసిన వైనం అందుకు ప్రధాన కారణం అన్నారు. తెలుగునేలపై అతిపెద్ద సైన్యం తెలుగుదేశం పార్టీ స్వంతం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాడ్ అక్ కమిటీ నాయకులు వాసిరెడ్డి చలపతి రావు, మాజీ సర్పంచ్ బచ్చల భారతి, పార్టీ సీనియర్ నాయకులు మల్లడి లోకేష్, ముసునూరి చందర్‌రావు, యు వి రాంబాబు, వెంకట్రావు, యార్లగడ్డ రాజా, కేశవులు, సత్యనారాయణ, అబ్దుల్ నబీ, పూర్ణ, హరికృష్ణ, మల్లికార్జున్, శ్రీను, ముక్కెర రాజేష్, ప్రభాకర్ రావు, సుధాకర్, తాతా రామారావు, కొండబాబు, యాకూబ్, రామారావు, మహిళా నాయకులు కబుర్నిషా బేగం, శ్రీదేవి, శాంత, రమ తెలుగు యువత నాయకులు మానుకొండ ఉమాకర్, నల్లాడి పవన్, బచ్చల సుమేష్, పోశం రాము, గుంటి రాము అన్నగారి అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర భద్రం..!

**-఑ారెత్తిస్తున్న ఎండలు**
**-40 డిగ్రీలు దాటుతున్న ఉష్ణోగ్రతలు**



**ప్రజాపక్షం/ఖమ్మం :** భానుడు అప్పుడే తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మండు వేసవికి మరో రెండు నెలల సమయం ఉన్నప్పటికీ అప్పుడే పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్నాయి. గత 10 రోజులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అననుకూల వాతావరణం కనిపిస్తుంది. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటడంతో పాటు అప్పుడే వడగాల్పులు మొదలయ్యాయి. ఖమ్మంజిల్లాలో సగం మండలాలకు పైగా శనివారం ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. ఖమ్మం అర్బన్, ముదిగొండలో 41.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా కొణిజర్ల, వేంసూరు, చింతకాని, రఘునాథపాలెం, పెనుబల్లి, ఎర్రుపాలెం, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, సత్తుపల్లి, వైరా, సింగరేణి, కామేపల్లి మండలాల్లో 40కు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏన్కూరు, సత్తుపల్లిలో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా అతి తక్కువగా పెనుబల్లి మండలం గౌరారంలో 38.2 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం తొమ్మిది గంటలకే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. వ్యవసాయ పనులు ఇప్పటికీ ముమ్మరంగా సాగుతున్న తరుణంలో వ్యవసాయ కూలీలు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే పలువురు వడదెబ్బ భారీనపడి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది వేసవిలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉంది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోకపోతే ఇబ్బందులు తప్పే పరిస్థితి కనిపించడం లేదు. పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు తగిన రక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కరిగిపోతున్న రైతుల కలలు..!

**-పొలంపల్లిలో పంట పొలాలపై విష వాయువుల దాడి**



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలంలోని పొలంపల్లి గ్రామం పరిసరాల్లో ఇటుక భట్టీల అక్రమ రాజ్యం విస్తరిస్తోంది. పర్యావరణ పరిరక్షణ చట్టాలను బేఖాతరు చేస్తూ ఇసుక వ్యాపారులు అమాయక రైతుల జీవితాలతో ఆటలాడుతున్నారు. రైతుల కలల ఆవిరిపై ప్రజాపక్షం ప్రత్యేక కథనం.

**అక్రమ వ్యాపారుల రెచ్చిపోతున్న అరాచకం....**

ఇటుక భట్టీల ఏర్పాటుకు అనుమతులు తప్పని సరి అయినా, నిబంధనలను తుంగలో తొక్కుతూ వ్యాపారులు పొలాల మధ్యే భట్టీలను నిర్మిస్తున్నారు. ఇటుకలను కాల్చే ప్రక్రియలో వెలువడే విష పూరిత పొగ, ధూళి, వాయువుల ధాటికి రైతుల పంటలు పూర్తిగా నాశనమవుతున్నాయి...

**మా బతుకు పొగలో కలిసిపోతుంది....**

ఎన్ని రాత్రుళ్లు కష్టపడి పంట సాగు చేసినా చివరికి మేం మిగిల్చేది బూడిదే. పంటలు కోయక ముందే పొగతో ఎండిపోతున్నాయి. రుణాల బాధ, ఆకలి తిప్పలతో బతకలేక మేము అల్లాడిపోతున్నాం అంటూ రైతులు కన్నీటి గాథ చెబుతున్నారు.

**అధికారుల మౌనం..కుట్రలో భాగమా...**

రైతులు ఎన్ని సార్లు అధికారులను ఆశ్రయించినా, ఇప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం స్థానికులలో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది.

**మా బాధను పట్టించుకోకపోతే...ఆందోళనే మా మార్గం..**

ఇటుక వ్యాపారం దందాను వెంటనే అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పచ్చటి పొలాలు బూడిద కమ్మేసినా ప్రభుత్వం ఎందుకు మైనంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సింగరేణి చరిత్రలోనే అత్యధిక బొగ్గు రవాణాను చేసిన కొత్తగూడెం ఏరియా



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :-** శనివారం కొత్తగూడెం ఏరియాలోని జి ఎం కార్యాలయం నందు శాలెం రాజు మాట్లాడుతూ, కొత్తగూడెం ఏరియా ఒక్క రోజుకు గాను 80,931 టన్నుల బొగ్గు రవాణా చేసి సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా బొగ్గు రవాణా చేసిన ఏరియాగా రికార్డు నెలకొల్పింది. ఇందులో రైలు మార్గం ద్వారా 17 రేకులు జే.వి.ఆర్.సి హెచ్.పి 12 రేకులు ఆర్.సి హెచ్.పి 05 రేకులు బొగ్గు రవాణా చేసి రైలు మార్గం ద్వారా 67,853 టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 13,078 టన్నులు మొత్తంగా 80,931 టన్నుల బొగ్గు రవాణా చేసింది. గత ఏడాది 69,719 టన్నుల బొగ్గు రవాణాను రైలు మార్గం ద్వారా 15 రేకులు జే.వి.ఆర్.సి హెచ్.పి 12 రేకులు ఆర్.సి హెచ్.పి 03 రేకులు చేసి 60,059 టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 9,660 టన్నులు మొత్తంగా 69,719 టన్నుల బొగ్గు రవాణా చేసి సృష్టించిన రికార్డును ఇప్పటి వరకు మొత్తం సింగరేణిలో ఏ ఏరియాకు సాధించని ఘనత కొత్తగూడెం ఏరియాకు దక్కింది. కొత్తగూడెం ఏరియా ఈ అరుదైన రికార్డును 80,931 టన్నుల బొగ్గు రవాణా సాధించడం ద్వారా తాను సృష్టించిన రికార్డును తానే అధిగమించి, రక్షణతో కూడిన ఈ సరికొత్త రికార్డును నెలకొల్పడం చాలా ఆనందదాయకంగా ఉందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రికార్డు ను నెలకొల్పటంలో భాగస్తులైనటువంటి ఉద్యోగులకు, అధికారులకు మరియు యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఇదేవిధంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా సాధించి కొత్తగూడెం ఏరియా పురోగాభివృదికి తోడ్పడుతూ కంపెనీ పురోగాభివృద్ధిలో కొత్తగూడెం ఏరియా ప్రధాన భూమిక పోషించటానికి కృషిచేయాలని తెలియజేయడం జరిగింది.

## ఎండాకాలంలో తాగునీటి సమస్యకై తక్షణ చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/మణుగూరు:** ఈ సంవత్సరం ఎండలు తీవ్రమవ్వ నున్నా యి. ఇప్పటికే పలు గ్రామాల్లో బావులు, బోర్లు, చెరువులు, కుంటలు నీటిమట్టం తగ్గిపోతున్నాయి. గోదావరి నదిలోనూ నీటి లభ్యత తగ్గిపోవడంతో త్రాగునీటి కొరత పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం గ్రామాలలో సర్పంచ్‌లు లేని పరిస్థితి కారణంగా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, మండల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రామానుజవరం మాజీ సర్పంచ్, తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు బాడీష సతీష్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దాహంతో ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు తీసుకోవడం అత్యవసరం అన్నారు. గ్రామాల్లో కొత్త బోర్లు తవ్వించి తాగునీటి వనరులను పెంచాలి పాత బోర్లను మరమ్మతు చేసి వాటి నీటి లభ్యతను మెరుగుపరచాలన్నారు. ఎండాకాలంలో త్రాగునీటి సమస్యతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. శరీరంలో తేమ తగ్గకుండా ఎక్కువగా నీరు తాగాలని, పరిశుభ్రమైన నీటిని మాత్రమే సేవించాలని, పిల్లలు, వృద్ధులు అధిక వేడిని తట్టుకోలేరని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. బయట ఎక్కువ సేపు గడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బహిరంగ నీటి మూలాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఈ పరిస్థితిని గమనించి, సంబంధిత అధికారులు, మండల, జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆరోగ్యం, నిత్యజీవనం దృష్టిలో ఉంచుకుని, త్రాగు నీటి సమస్య రాకుండా వెంటనే స్పందించాలని ఆయన సూచించారు.

## ఘనంగా 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని టిడిపి మండల పార్టీ, ఐటిసి భద్రాచలం టిఎన్‌టియూసి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ఎన్టీఆర్ విగ్రహాల వద్ద పూలమాలలు వేసి పార్టీ జెండాను ఎగుర వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం టిఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, ఐటిసి టిఎన్‌టియూసి అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వర్ రావులు మాట్లాడుతూ టిడిపి పార్టీ ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఉందని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు గల్లా నాగభూషయ్, చావ మహేశ్వరరావు, మైనార్టీ నాయకులు అజీజ్, కంచేటి వెంకటేశ్వర్‌రావు, కాకర్ల సత్యనారాయణ, తెలుగు యువత అధ్యక్షులు నెట్టెం భాస్కర్, ఐటిసి టిఎన్‌టియూసి వర్కింగ్ ప్రెసిడెంట్ కరి రాజేంద్ర ప్రసాద్, కార్యవర్గ సభ్యులు చావ రవి, డివి సుబ్బారావు, పిడుగు కొండలరావు, పోటు నరేష్, కుందేటి శ్రీనివాస్, సాయిబాబు, టిడిపి నాయకులు నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి మహిళ స్థలం జోలికొస్తే ఊరుకోం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండలంలోని ప్రధాన సెంటర్‌లో ఆదివాసి మహిళా స్థలం జోలికి వస్తే ఊరుకోమని తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపిడి లక్ష్మయ్య, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపిడి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆళ్లపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల అధికార్ల మ్యాప్, సర్వేర్ ఆధారాలతో స్థలానికి చట్టబద్ధత ఉందని, రోడ్డు సమస్యకు ఏకపక్షంగా వ్యవహరించిన అఖిలపక్షం కరెక్ట్ కాదని, కాంగ్రెస్ రాజకీయ ధోరణితోనే రోడ్డు సమస్యను పక్కకు నెట్టారని వారన్నారు. ఆదివాసి మహిళా స్థలం కొరకు ఆదివాసీల సంఘం ఆధ్వర్యంలో ఎంతటి వరకైనా పోరాటం సాగిస్తామని, ఆదివాసీల హక్కులకు పీసా చట్టాలకు ఆదివాసి వర్గాలకు ఎలాంటి భంగం కలిగిన ఆదివాసీ సంఘాలు ఉవ్వెత్తున పోరాడేందుకు సిద్ధంగా ఉందన్నారు. రోడ్డు సమస్యను అఖిలపక్షం ఆధ్వర్యంలో సమన్యాయంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి వట్టం కన్నయ్య, రాష్ట్ర నాయకులు కొడెం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పూనెం శ్రీను, జిల్లా అధ్యక్షులు దుగ్గరాపు వీరభద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు వజ్జ ఎర్రయ్య, జిల్లా కోశాధికారి సూర్ణబాక కిషన్‌రావు, నాయకులు పూనెం శ్రీను, మోకాళ్ళ మహేందర్, వట్టం నరేందర్, ఈసం లక్ష్మయ్య, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోంది..




**ప్రజాపక్షం/చంద్రుగొండ:** గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని ఎన్సిపి జాతీయ యూత్ అధ్యక్షులు ధీరజ్ శర్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని దామరచర్ల ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ప్రధాన సెంటర్ నుండి సమావేశ మందిరానికి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయనకు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దిశెట్టి సామేలు ఆధ్వర్యంలో సుమారు 3000మంది కార్యకర్తలు రావడం ఆనందదాయకంగా ఉందన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, అదే విధంగా గ్రామాలలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క పేదవాడికి ఇండ్లు మంజూరు చేసే విధంగా కేంద్రంలో ఉన్న ప్రధాని మోడీని ఒప్పించి ఇల్లు మంజూరు చేయించి కట్టించి తీరుతానన్నారు. ఈకార్యకర్తల సమక్షంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఎన్సిపి యూత్ అధ్యక్షుడిగా మద్దిశెట్టి సామేలును నియమించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను మరిచిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా చందనంగా మారిందన్నారు. రాష్ట్రంలో ఉన్న గిరిజన పూజారులకు ప్రతి నెల ధూప దీప నైవేద్యం కింద పది వేల రూపాయలు మంజూరు చేసే విధంగా కృషి చేశామన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు ఉమ్మడి రాష్ట్రాల యూత్ అధ్యక్షుడు సామేలు, సెక్రెటరీ పవర్ సీతాకుమారి, రాందాస్, ఐలయ్య, మల్లేష్, నాగేంద్రబాబు, సైదా తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల చిరకాల వాంఛ నెరవేరుస్తా..



**దీక్ష శిబిరాన్ని సందర్శించి, దీక్షను విరమింపజేసిన ఎంఎల్ఏ కూనంనేని**

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడు సిద్ధంగా వుంటానని, వారి చిరకాల వాంఛ ఇంటి స్థలం ఇప్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నానని కొత్తగూడెం నియోజకవర్గ ఎంఎల్ఏ కూనంనేని సాంభశివరావు అన్నారు. శనివారం గంగా బిసన్ బస్తీలో గత పది రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. జర్నలిస్టు చేస్తున్న దీక్ష ఐక్యతను తీసుకు వచ్చిందని , ప్రభుత్వం జర్నలిస్టు లకు ఇవ్వాలని అనుకున్న 10 ఎకరాల 18 గుంటల భూమికి చుట్టూ ఫన్సింగ్ వేయించి బోర్డు పెట్టించే పని చేపడతానని, ఆ తర్వాత భూమి జర్నలిస్టులకు ఎలా పంపిణీ చేయాలనే అంశం పై కలెక్టర్, యూనియన్ లకు అతీతంగా కూర్చొని మాట్లాడి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అనంతరం జర్నలిస్టులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో మాట్లాడుతూ మీలోని ఐక్యత, ఇలా అందరూ ఒకదగ్గర చేరడం చూస్తుంటే తనకు నా జర్నలిస్టు గా పని చేసిన రోజులు గుర్తుకు వస్తున్నాయని చెప్పి గత స్మృతులను పంచుకున్నారు. ఆ రోజుల్లో ఐదారుగురు మాత్రమే వుండేవాల్లమని సమాజం , ప్రజల సమస్యల పై ఎప్పుడు చర్చించేవారమని తెలిపారు. ఇలాగే ఐక్యత కొనసాగాలని, భవిష్యత్ లో మీ అందరికీ ఇంటి స్థలం ఇచ్చి మీ కోరిక నెరవేర్చుతనని జర్నలిస్టులకు మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, పాత్రికేయులు జనుమాల రమేష్, టి.వి. నాగాచారి, కల్లోజి శ్రీనివాస్, డీవీ, రవీందర్, రవి, తారక్, వీరు, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**వీల్ చైర్లు, డిటిటల్ టీవీలు, ఫ్రిడ్జి పంపిణీ**

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** చేతన పౌండేషన్ సేవలు అభినందనీయం అని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కోన్నారు. చేతన పౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులకు వీల్చైర్లు, ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్ టీవీలు, కోనాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫ్రిడ్జి ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పౌండేషన్ సమాజ సేవలో ముందుండి సేవలు అందించటం ప్రశంసనీయం అన్నారు. ప్రతీ ఒక్కరూ జీవితంలో ఎంతో కొంత సమాజ సేవ చేయాలన్నారు. వైద్య, విద్య రంగాలలో పలు సేవా కార్యక్రమాలు .అవసరం ఉందని అన్నారు. కట్టుకాచారం లో ఇరువురు విద్యార్థులు, అంగవైకల్యంతో పడుతున్న బాధలను గురించి వెలుగులోకి తీసుకొచ్చిచేతన పౌండేషన్ ద్వారా వీల్ఛైర్లు ఇప్పించిన స్థానిక ఉపాధ్యాయుడు ఇటిక్యాల సురేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి. క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, యంఈవో బీ.చలపతిరావు, ఏవో యం. రాధ, చేతన పౌండేషన్ సభ్యులు ముత్తినేని సురేష్, నవీన్, రషీద్, అనిల్కుమార్, నాయకులు రమేష్, కొడాలి గోవిందరావు, చెరువు స్వర్ణ, భద్రయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజినీ, కడియాల నరేష్, గుండా బ్రహ్మం, మోర మల్లయ్య, కైలాసపు వెంకటేష్, కొమ్మినేని శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అన్నదానం

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి నియోజకవర్గం, వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో గల శ్రీ మీసాల వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల విరాళాలతో ప్రతి శనివారం అన్న సమారాధన కార్యక్రమం జరపనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ మాజీ డైరెక్టర్ భీమిరెడ్డి పుల్లారెడ్డి శనివారం తెలిపారు. వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయానికి భారీగా ఆస్థులున్నాయన్నారు.ప్రతి శనివారం అన్న సమారాధన చేయాలని తాను సంకల్పించి, విషయాన్ని మరికొందరికి తెలపానని వారందరి ప్రోత్బలంతో రాయల నాగేశ్వరరావు సహాయ సహాకారాలతో భక్తుల నుంచి విరాళాలు సేకరించి, మార్చి 22 శనివారం నుండి అన్నసమారాధన కార్యక్రమం ప్రారంభించామన్నారు. ఈ శనివారం సుమారు 250 మంది భక్తులకు అన్నసమారాధన చేశామన్నారు. ప్రతి శనివారం ఈ కార్యక్రమాన్ని కొనసాగించేందుకు భక్తులు ముందుకు వస్తున్నారన్నారు. వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ దేవాలయంకు నిత్య కైంకర్యాల కోసం ఓ అజ్ఞాత భక్తుడు 365 ఎకరాల మాగాణి భూమిని దానంగా ఇచ్చాడని. కోట్ల రూపాయల ఆస్తులు ఉండి, దేవాదాయ శాఖ పరిదిలో నడుస్తున్న ఆలయానికి పూజారిని కేటాయించలేని దుస్థితిలో దేవాదాయ శాఖ ఉండటం ఆశ్చ



ర్యాన్ని కలిగిస్తుందని మండి పడ్డారు. తక్షణమే ఆలయానికి శాశ్వత పూజారిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గొర్ల సత్యనారాయణ రెడ్డి, ఏఎంసి ఉపాధ్యక్షుడు గొర్ల వెంకట అప్పారెడ్డి,శ్రీనివాస రెడ్డి,చెన్నారావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని ప్రధాన రహదారి వెంట గల ఎన్.టి.ఆర్ కాంస్య విగ్రహం, మసీదు రోడ్డులోని టిడిపి కార్యాలయం నందు శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెదేపా జెండా ఎగురవేసి, మిఠాయిలు పంచి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయం సమీపంలో గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద వేసవికాలం సందర్భంగా పాదాచారులు, వాహదారుల దాహర్తిని తీర్చేందుకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పొట్రు వెంకట రామారావు, వినుకొండ రమేష్, తిమ్మిడి రాంబాబు, మల్లూరు మోహన్, రాచర్ల చందు, రాచర్ల మోహన్ రావు , అనిల్ రెడ్డి , పొట్రూ సరస్వతి, పల్లగాని రమ్య, మట్టా సత్యవాణి, మన్నెపల్లి కుసుమ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# సాయిస్ఫూర్తి విద్యార్థుల విజయకేతనం

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జే.ఎన్.టి.యూ)హైదరాబాద్ వారు శనివారం ప్రకటించిన బీటెక్ 4వ సంవత్సరం, మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని బేతుపల్లి గంగారంలో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచినట్లు



కళాశాల ప్రిన్సిపాల్ డా.వూటుకూరి. శేషారత్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా. బండి.పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, కళాశాల పరీక్షల విభాగాధిపతి డా. పాముల శేఖర్ బాబులు మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/దమ్మపేట:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు వట్టి రమేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి వలీపాషా, తెలుగు రైతు అధ్యక్షులు గడ్డిపాటి సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షులు కట్టం ఎర్రప్ప, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిలుకుబత్తుల ఆంజనేయులు, శ్రీరాంపురం గ్రామ అధ్యక్షులు వెంపాటి చెన్నారావు, నాగుపల్లి గ్రామ అధ్యక్షులు డాక్టర్ రాము, వెంకటేశ్వరరావు, పల్లెల గాంధీ, గండుగలపల్లి గ్రామ అధ్యక్షులు దొడ్డా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# దరఖాస్తుదారునిపై చేయి చేసుకున్న ఆర్ఐ

**ప్రజాపక్షం/దమ్మపేట:** ఇన్కమ్ సర్టిఫికెట్ దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన దరఖాస్తుదారునిపై మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చేయి చేసుకున్న సంఘటన దమ్మపేట ఎమ్మార్వో కార్యాలయంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని మల్కారం గ్రామానికి చెందిన భూక్యా నాగేంద్రరావు తనకు ఇన్కమ్ సర్టిఫికేట్ కావాలంటూ స్థానిక మండల రెవిన్యూ కార్యాలయంలో ఆర్ఐ వీరాస్వామిని కలవగా నాగేంద్రరావు భార్య ప్రభుత్వ ఉద్యోగిని కావటంతో నీకు ఇన్కమ్ సర్టిఫికెట్ రాదంటూ నిరాకరించాడు. దీనితో ఇద్దరు మధ్య వాగ్వివాదం చోటు చేసుకోగా కోపోద్రిక్తుడైన వీరాస్వామి దరఖాస్తుదారుడైన నాగేంద్రరావు పై చేయి చేసుకున్నాడు. దీంతో ఇద్దరు దమ్మపేట పోలీస్ స్టేషన్ లో పరస్పరం ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు.



# గొడుగులు వితరణ

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని నిరుపేద వీధి వ్యాపారులకు సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి శనివారం గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల నుంచి సైకిల్ పై వచ్చి, రోడ్డు పక్కన పండ్లు అమ్ముకుంటున్నారని, ఎండాకాలం కావడంతో నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో వారి ఆర్థిక పరిస్థతి అంతంత మాత్రం కావటంతో, పరిస్థితి గమనించి ఐదుగురు వీధి వ్యాపారులకి స్టాండ్ గొడుగులు వితరణగా అందజేసినట్లు తెలిపారు. సుధారాణి కొనకళ్ళకు ఈ సందర్భంగా వీధి వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు.




# ఇసుక లారీ పట్టివేత




**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలోని అమ్మగారిపల్లి నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సదరు లారీని పోలీస్ స్టేషన్ నందు ఉంచడం జరిగిందని ఇసుక రవాణా విషయమై ధ్రువపత్రాలను పరిశీలించిన తరువాత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని సిఐ అశోక్రెడ్డి అన్నారు.

# నేటి నుండి భద్రాద్రిలో శ్రీరామ నవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు



- నిత్య కళ్యాణాలు, దర్బారు సేవలు నిలిపివేత
- 6న శ్రీరామ నవమి, 7న పట్టాభిషేకం
- విద్యుత్ దీపకాంతుల్లో రామాలయం
- స్వాగతద్వారాలు, సకల సదుపాయాలు

ప్రజాపక్షం/భద్రాచలం : దక్షిణ అయోధ్య భద్రాచలంలో నేటి నుండి వసంతపక్ష తిరుకళ్యాణ మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా విశ్వవసు నామ సం. ఉగాది పర్వదినాన ఉత్సవానికి అంకురార్పణ జరగనుంది. ఇంది రోజు పంచాగశ్రవణం వినిపిస్తారు. ఏప్రిల్ 6వ తేదిన మిథిలా స్టేడియంలో కన్నులపండువగా సీతా రాముల కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా సాగనుంది. 7వతేది రాజాధిరాజు శ్రీరామచంద్ర ప్రభువుల వారికి పట్టాభిషేక కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. నవమి పనుల్లోభాగంగా ఇప్పటికే ఆలయాన్ని సర్వాంగ సుంధరంగా తీర్చిదిద్దారు, విద్యుత్ కాంతుల దీపాలతో గాలిగోపురం, చుట్టు ప్రకారాలు దేదీప్య మానంగా వెలిగిపోతున్నాయి. దీంతో పండుగ శోభ ఉట్టిపడుతోంది. నాగినేనిప్రోలు రెడ్డిపాలె ఒవైపు నుండి రామాలయం రాత్రిపూట సర్వాంగ సుందరంగా కనిపిస్తోంది. దీంతో భక్తులు భక్తిభావంతో తొనికిసలాడుతున్నారు. రామనవమికి విచ్చేసే భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రూ.1 కోటి వ్యయంతో ఏర్పాటు సాగుతున్నాయి. భక్తులు సేద తీరేందుకు గోదావరి తీరంలో టెంట్లు, మంచినీటి సదుపాయం, మిథిలా స్టేడియంలో బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. పట్టణాన్ని సర్వాంగ సుంధరంగా తీర్చిదిద్దేంకు ప్రత్యేక పారిశుధ్య సెక్టార్లుగా విభజించి సిబ్బందిని నియమించారు. సరకమైనధరలకు ఆహారపదార్థాలు లభ్యమయ్యేలా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. పట్టణం మూడు వైపులా భక్తులకు స్వాగతం పలుకుతూ స్వాగతం ద్వారాలు ఏర్పాటు చేశారు. పర్ణశాల ఆలయాన్ని సైతం సిద్ధం చేస్తున్నారు. విద్యుత్ దీప కాంతులతో ఆలయం వెలిగిపోతోంది. పర్ణశాల, కుటీరం, సీతమ్మవాగు, నారచీరల ప్రాంతాలను మరింత అందంగా తీర్చిదిద్దుతున్నారు. అక్కడ, ఇక్కడ గోదావరి నదిలో భక్తులు ఇబ్బందులు పడకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయటమే కాకుండా గజీతగాళ్లను సిద్ధం చేశారు.

# బంజరా జాతి భాషాను 8వ షెడ్యూల్‌లో చేర్చడం పట్ల హర్షం





ప్రజాపక్షం / పాల్వంచ : గోరు బోలి బంజరా జాతి భాషాను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేచ్చేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం పాల్వంచ పట్టణ పరిధిలోని అంబెద్కర్ సెంటర్ వద్ద దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహంలో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వైరా శాసన సభ్యులు రాందాస్‌నాయక్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భట్టు మురళీ, రాము నాయక్, ఉపేందర్ నాయక్, రమేష్ నాయక్, బాలాజీ నాయక్, శంకర్, కిషన్, యోగి, నందిని, అనిల్, దేవా, బాలు నాయక్, సుమన్ నాయక్, యం.డి.మంజూర్, రవి గౌడ్, సోమయ్య, పెంకి శ్రీను, సాంబయ్య, నాగేశ్వరరావు, విజయ్, గంధం నరసింహరావు, బాషా, రాములు నాయక్, కుశ నాయక్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బంజార సేవా సంఘం కృషితోనే..

**- జిల్లా అధ్యక్షులు ధరావత్ రామ్మూర్తి నాయక్**



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: ఆల్ ఇండియా బంజార సేవా సంఘం నాయకులు కృషితోనే గోర్ బోలి భాషకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం జరిగిందని జిల్లా అధ్యక్షులు ధరావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. శనివారం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని పెద్దతండలో గల కెబిఆర్ ఫంక్షన్‌హాల్‌లో సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సపవత్ రాములు నాయక్ చొరవతో గుర్తింపు రావడం ఎంతో అభినందనీయం అన్నారు. ఇందుకు గాను సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో పాటు క్యాబినేట్ మంత్రులు, ఎమ్మెల్యేలు, బంజార ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సైతం రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం పార్లమెంట్‌లో తీర్మానం చేసి అధికార భాషగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జర్పలా భీముడునాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్‌నాయక్, తెలంగాణగోర్ బంజార ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు భూక్యా శోభన్‌నాయక్, నాయకులు తేజావత్ పంతుల్‌నాయక్, అజ్మీర అశోక్‌నాయక్, బానోత్ రంజిత్‌నాయక్, లకావత్ నగేష్‌నాయక్, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఎన్నిక ఏదైనా బిజెపిదే గెలుపు



ప్రజాపక్షం/ ఎర్రుపాలెం : దేశంలో జమిలి ఎన్నికలు జరగాలన్నదే బిజెపి పార్టీ అభిమతమని, ఎన్నిక ఏదైనా బిజెపిదే గెలుపు అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కోటేశ్వరరావు శనివారం మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎర్రుపాలెంలో మండల పార్టీ అధ్యక్షులు నూతక్కి నర్సింహారావు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికలపై బిజెపికి పూర్తి అవగాహన ఉందని, అసెంబ్లీ, పార్లమెంట్‌కు ఎన్నికలు ఒకేసారి జరిగితే ప్రభుత్వాలకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. తెలంగాణలో ప్రజలు బిజెపి పాలన కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావును నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పుష్పాల బోలయ్య, దేవరకొండ కోటేశ్వరరావు, బాపట్ల రమేస్, సుమంత్, అంజయ్య, చిలువేరు సాంబశివరావు, రవీందర్, గడ్డం శ్రీనివాస్‌చౌదరి, తుమ్మిడి శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ముత్యాల



ప్రజాపక్షం/పాల్వంచ : తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ముత్యాల విశ్వనాథం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 24 నుండి 27 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర మహాసభలో ఈ ఎన్నిక జరిగినట్లు రైతు సంఘం పాల్వంచ అధ్యక్ష, కార్యదర్శులు కొంగర అప్పారావు, బానోత్ రంజిత్ తెలిపారు. ముత్యాల విశ్వనాథం తో పాటు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా చంద్ర నరేంద్ర కుమార్ ను, రాష్ట్ర సమితి సభ్యులుగా కుమారి హనుమంతరావు, నరాటి రమేష్, వైఎస్ గిరి, వాడే లక్ష్మి ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల పాల్వంచ రైతు సంఘం కమిటీ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జరుపుల మోహన్, బాదే చెన్నయ్య, ఎవడల్లి కృష్ణ, భీమా నాయక్, ఆడెపు పెద్ద వెంకట్రామయ్య, ఆంగోత్ బాలాజీ, ఈసం ప్రసాద్ పాల్గొన్నారు.

# ఉగాది ఉత్సవాలను విజయవంతం చేయండి




ప్రజాపక్షం / పాల్వంచ : పాల్వంచ కళా పరిషత్ ఆధ్వర్యంలో నేటి నుండి ప్రారంభం కానున్న ఉగాది ఉత్సవాలకు పాల్వంచ ప్రజలు, కళాకారులు, కళాభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాల్వంచ కళా పరిషత్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బిక్కసాని సుధాకర్, అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు కోరారు. శనివారం వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో ఉగాది ఉత్సవాలకు ముస్తాబవుతున్న కళా ప్రాంగణాన్ని కళా పరిషత్ బృందం పరిశీలించింది. అనంతరం ఉగాది ఉత్సవాల బ్రోచర్‌ను మంతపురి రాజుగౌడ్, డాక్టర్ బిక్కసాని సుధాకర్‌రావు కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నవల రచయిత సిరంశెట్టి కాంతారావు, ప్రముఖ వ్యాఖ్యాత నరసింహరావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ నామా బుచ్చయ్య, కమిటీ సభ్యులు రావి మోహనరావు, సందీప్, పాల్వంచ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అబ్బురాం, రామకృష్ణ, ముగిది శ్రీరామ్ తదిరులు పాల్గొన్నారు.

# ఈద్గా నిర్మించుటకు అనుమతి ఇప్పించండి



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరులో ఎమ్మెల్యే స్వగృహం నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని జింకల గూడెం గ్రామ ముస్లిం కులస్తులు బూర్గంపాడు మండలం జింకలగూడెం గ్రామంలో సీతారామ ప్రాజెక్టు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో రంజాన్ పండుగ రోజు ఈద్గా నిర్మించుటకు పర్మిషన్ ఇప్పించాలని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ ముస్లిం కులస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జింకల గూడెం ముస్లిం కుల పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సెలవు దినాల్లోనూ ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు



ప్రజాపక్షం/ఇల్లందు: ఈనెల30,31తేదీలల్లో ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా సెలవు దినాలు అయినప్పటికీ ఆస్తి, నల్లా తదితర పన్నులు చెల్లించేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సీ.హెచ్. శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈమేరకు పట్టణ ప్రజలు కౌంటర్‌లో ఆస్తి పన్నులు, నల్లా బిల్లులు చెల్లించాలని, ఆస్తిపన్ను బకాయిలపై పడే వడ్డీకి 90% మినహాయింపు ఉందని ఈ మేరకు బకాయిదారులు అసలు, 10%వడ్డీ మాత్రమే ఈనెల31వరకు చెల్లించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా తెదేపా ఆవిర్భావ వేడుకలు



ప్రజాపక్షం/ఇల్లందు: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలను పట్టణంలోని 1వ వార్డు సత్యనారాయణపురంలో తెదేపా ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం సత్యనారాయణపురంలో తెదేపా పతాకాన్ని ఆవిష్కరించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఆనాడు నందమూరి తారక రామారావు పేదవారి కడుపు నింపేందుకు తీసుకున్న నిర్ణయమే రూ.2లకే కిలో బియ్యం, రూ.50కే హార్స్‌పవర్, కూడు, గుడ్డ నినాదంతో పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేస్తూ మహిళలకు ఆస్తిహక్కు కల్పిస్తూ సంస్కరణలు తీసుకొచ్చింది ఆనాటి తెలుగుదేశం పార్టీ అని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కీలకంగా ఉన్న ప్రతీ ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో ఓనమాలు నేర్చుకుని వెళ్లినవారేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేశ్‌బాబు, సీనియర్ నాయకులు చెలిమల బాబు, దాసరి గోపాలకృష్ణ, శ్యాం తివారీ, కారునర్సన్న, మైపా బాలరాజు, బాబుచారి, అయ్యోరి నాగరాజు, కంది రవి, కడారి నటరాజ్ పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం టిడిపి ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్‌చంద్ర ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం టిడిపి కార్యాలయం నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ 1982 మార్చి 29న ఎన్‌టిఆర్ టిడిపి పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిందన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, పింఛన్, ఇండ్ల నిర్మాణం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మహిళలకు రాజకీయాల్లోనూ, తండ్రి ఆస్తిలోనూ వాటా ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదన్నారు. పార్టీ కోసం పనిచేసిన సీనియర్ కార్యకర్తలను సన్మానించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సీతయ్య, వెంకటనారాయణ, రాజేశ్వరి, మల్లెంపాటి అప్పారావు, సత్యావతి, రజని, రవికుమార్, నల్లమల రంజిత్, కృష్ణప్రసాద్, నాగేశ్వరరావు, నాగండ్ల లక్ష్మ ణ్, రమణ, మురళి, కనకయ్య, పెనుగొండ ఉపేందర్, స్వాతి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.




# త్రివేణిలో ఘనంగా ఉగాది వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** త్రివేణి పాఠశాలలో ఉగాది పండుగ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉగాది పండుగను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో పూజలు నిర్వహించారు. పురోహితులు పంచాగ శ్రావణం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఉగాది పచ్చడిని అందజేశారు. పురోహితులు ఉగాది పండుగ యొక్క ప్రాశస్త్యం, షడ్రుచులు మన జీవితానికి ఏవిధంగా ప్రతీకలుగా ఉంటాయనేది వివరించారు. పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు పండుగల్లో మొదటిదని తెలిపారు. ఉగాది పచ్చడిని స్వీకరించడం ద్వారా జీవితంలో వచ్చే అన్ని ఒడుదొడుకులను సానుకూల ధృక్పథంతో స్వీకరించి ఉన్నతంగా ఉండవచ్చునని తెలిపారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉగాది పండుగ అందరి జీవితాల్లో నూతనోత్సవాన్ని నింపాలని తెలిపారు.



చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు వచ్చారు. పాటలు, నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సిఆర్వో కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, అశోక్,చార్లెస్, సందీప్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో ఉగాది వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి పాఠశాలకు వచ్చారు. తరగతి గదులను మామిడి తోరణాలతో అలంకరించారు. ఉగాది పచ్చడిని తమ స్నేహితులతో పాటు ఉపాధ్యాయులకు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్ రావు, కృష్ణవేణిలు మాట్లాడుతూ యుగానికి నాంది ఉగాది అంటూ ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పాడ్యమి నాడు ఎంతో భక్తిశ్రద్ధలతో తెలుగు వారందరూ జరుపుకునే తొలి పండుగ ఉగాది అన్నారు. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు ఆరు రుచుల కలయికతో ఉగాది పచ్చడి చేసి కుటుంబమంతా సేవించి ఆ ఆరు రుచులను జీవితంలో వచ్చే కష్ట సుఖాల కలయికగా భావించి ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనగల వ్యక్తిత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సర్వజ్ఞలో ఘనంగా ఉగాది వేడుకలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో ముందస్తుగా ఉగాది, రంజాన్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, నీలిమ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ఉపాధ్యాయులు ఉగాది పచ్చడిని తయారు చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది పచ్చడిలోని షడ్రుచులు జీవితంలోని కష్ట సుఖాలను సూచిస్తాయన్నారు. అనంతరం రంజాన్ పండుగను పురస్కరించుకుని విద్యార్థులు ప్రార్థనలు చేశారు. విద్యార్థులకు కుల, మత వర్గ విబేధాలు లేకుండా అందరూ సమానమేనన్నారు. విద్యార్థులు ఈ పండుగల నుండి స్ఫూర్తి పొంది సమాజంలో శాంతిని, సామరస్యాన్ని పెంపొందించాలని సూచించారు. రంజాన్ మాసం త్యాగానికి, దాన ధర్మాలకు ప్రతీక అన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా ఎర్రుపాలెం తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో శనివారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దోమందల సామేలు, గూడూరు వెంకటశ్వరరెడ్డి, వాసిరెడ్డి శికుమారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ ఆవశ్యకతను వివరించారు. అదేవిధంగా జమలాపురం, నారాయణపురం, అయ్యవారిగూడెం, భీమవరం గ్రామాల్లో విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి భాస్కర్‌రావు, దేవరకొండ మోహన్‌రావు, గోసు రామారావు, రాజా, గోపి, భాను, ప్రభాకర్, రమేష్, వెంకటేశ్వరరావు, తిరుపతి, శీలం నాగిరెడ్డి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఎర్రజెండా పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఎర్రుపాలెం మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుండి తహశీల్దార్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టిన అనంతరం తహశీల్దార్ మన్నె ఉషశారదకు స్థానిక సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనేక వాగ్ధానాలు, హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అట్టకెక్కించారని విమర్శించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కమిటీ సభ్యులు రామిశెట్టి సురేష్, ఆంగోతు వెంకటేశ్వర్లు, నల్లమోతు హన్మంతరావు, దూదిగం బసవయ్య, గురవయ్య, నాగేశ్వరరావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యానికి సర్కారు సై..

## - ఉగాది కానుకగా రేషన్ దారులకు పంపిణీ

**ప్రజాపక్షం/భద్రాచలం :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. ఉగాది కానుకగా ఉచిత పింపిణీ ద్వారా జిల్లా వ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ చేయనుంది. ఇందులో భాగంగా ప్రభుత్వం అన్ని రకాల ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఆహార భద్రతా కార్డు ద్వారా నాణ్యమైన సన్నబియ్యాన్ని ఒక్కొక్క మినిషి ఆరు కిలోల చొప్పున పంపిణీ చేయనున్నారు. అంత్యోదయా కార్డు దారులు ఒక్కొక్కరికి 35 కిలోలు, అన్నపూర్ణ కార్డుదారులకు 10 కిలోల సన్న బియ్యం ఉచితంగా ఇవ్వనున్నారు. అంత్యోదాయ కార్డు దారులకు 1 కిలో పంచదార కూడా ఉచితంగా ఇస్తారు. మిగతా కార్డు దారులకు కిలో రూ.13.50 చెల్లించాల్సి ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా 410988 మంది కార్డుదారులు ఉండగా, ఈ కార్డుల్లో 1148031 మంది లబ్దిదారులు ఉండగా వీరికి 7375868 కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల్లో భాగంగా ప్రజలకు ఇచ్చి హామీలను నిలబెట్టుకునేదానిలో భాగంగా సన్నబియ్యాన్ని కూడా పంపిణీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



# మంత్రి తుమ్మల ఉగాది శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర ప్రజలకు ఉగాది పర్వదిన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వవస నామ సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి మాదిరిగానే ప్రజల జీవితాల్లో కూడా కష్ట సుఖాలు ఉంటాయని వాటిని అధికమించి ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.



# రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మరాజ్యంలో ప్రతి రోజు పండుగ రోజేనన్నారు. 15 నెలల కాలంలో ఇందిరమ్మ ప్రభుత్వం చేసిన పాలనపై ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 గ్యాస్, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్న రకం ధాన్యానికి బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఇండ్లు లేని పేదలకు విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. అన్ని వర్గాల సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు.



# ఎంపి రామసహాయం శుభాకాంక్షలు...

ఉగాది పండుగను పురస్కరించుకుని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ ప్రజల జీవితాల్లో నూతన ఉత్సాహాన్ని నింపాలని ఆయన కోరారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని స్వీకరించి పంచాగ శ్రావణం విని అందుకు తగినట్లుగా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగాలన్నారు. శ్రీ విశ్వవస నామ సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

